బావిలో దూకి మహిళ ఆత్మహత్య

నెన్నెల, ఏప్రిల్ 17: మండల కేంద్రంలోని గడ్డం లావణ్య(47) ఆర్థిక ఇబ్బందులతో బావిలో దూకి ఆత్మహత్యకు పాల్పడినట్లు ఎస్ఐ ప్రసాద్ తెలిపారు. కొన్ని రోజులుగా ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న లావణ్య గురువారం తెల్లవారు జామున ఇంటినుంచి వెళ్లిపోయింది. ఇంటి వెనుకాల ఉన్న బావిలో గాలించగా లావణ్య మృతదేహం లభించింది. ఆమె కొడుకు వెంకటేశ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

బావిలో పడి రైతు మృతి

దండేపల్లి, ఏప్రిల్17: మండలంలోని నర్సాపూర్‌కు చెందిన గాండ్ల అశోక్(45) ప్రమాదవశాత్తు వ్యవసాయ బావిలో పడి గురువారం మృతిచెందాడు. దండేపల్లి ఎస్ఐ తహసినొద్దీన్, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం...ఉదయం 8 గంటలకు అశోక్ రోజు మాదిరిగానే పొలం వద్దకు వెళ్లి వస్తానని చెప్పి వెళ్లాడు. ఆలస్యమైనా ఇంకా ఇంటికి రాకపోయేసరికి ఫోన్ చేశారు. ఫోన్ ఇంటి వద్దనే ఉందని తెలిసింది. పొలం వద్ద వెతకగా బావిలో మునిగిపోయి ఉన్నాడు. కాలు జారి పడిపోవడం, ఈత రాకపోవడంతోనే మృతిచెందాడని భార్య శైలజ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

ఇసుక ట్రాక్టర్ల పట్టివేత

నెన్నెల, ఏప్రిల్ 17: మండలంలోని మైలారం వాగునుంచి ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుకను తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను పట్టుకుని జప్తు చేసినట్లు ఎస్ఐ ప్రసాద్ తెలిపారు. గురువారం అక్రమంగా ఇసుక తరలిస్తుండగా పట్టుకుని ట్రాక్టర్ ఓనర్, డ్రైవర్లు అయిన పసుల రవీందర్, గడ్డం సాయి, కొమ్ము రాజేశ్, అత్తి సాయిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

కోర్టుకు హాజరు కాని వ్యక్తికి జైలు

బెల్లంపల్లి, ఏప్రిల్ 17 : టూటౌన్ పోలీస్‌స్టేషన్ పరిధిలో కోర్టుకు వాయిదాలకు హాజరు కాకుండా తప్పించుకు తిరుగుతున్న పంజాబ్ రాష్ట్రానికి చెందిన హరదీప్‌సింగ్‌ను గురువారం అరెస్ట్ చేసినట్లు ఎస్ఐ మహేందర్ తెలిపారు. 2022 సంవత్సరంలో దొంగతనం కేసులో హరదీప్‌సింగ్‌పై కేసు నమోదు చేశారు. కోర్టుకు హాజరు కాకుండా తప్పించుకుని తిరుగుతున్నాడు. ఛత్తీస్‌గఢ్‌లో పోలీసులు పట్టుకొని జూనియర్ సివిల్ కోర్టు జడ్జి ముఖేశ్ ఎదుట హాజరు పరిచారు. ఆసిఫాబాద్ జైలుకు తరలించారు.

BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR AT: KARIMNAGAR
ARB No. M/KA 845 of 2024
Between:-
M/s.Margadarsi Chit Fund Private Limited., Ramagundam. ...Disputant
AND
PALLE KRANTHI KUMAR & Others ...Opponents
NOTICE
To,
O-2 KUNDA PERA REDDY,
S/o. Anji reddy,
R/o.Qr.No. C-33
Naspur Colony,
Mancherial.
Take notice that the above Dispute is filed against you and others for recovery of money. In the past you have been issued summon, but you have failed to receive the same. The above dispute is posted on **30-05-2025** for your appearance. On that day you have to appear in person at 10:30 A.M. before the Deputy Registrar referred above. Other-wise the case will be decided ex-parte.
Sd/- **DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR, KARIMNAGAR.**

BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR AT: KARIMNAGAR
ARB No. M/KA 842 of 2024
Between:-
M/s.Margadarsi Chit Fund Private Limited., Ramagundam. ...Disputant
AND
SIMHARAJU KRISHNA MURTHY & Others ...Opponents
NOTICE
To,
O-2 THATI VENKAIAH,
S/o. Bojjaiah,
R/o.H.No. 18-182
RK-6 Huts Area,
Srirampur,
Mancherial Dist.
Take notice that the above Dispute is filed against you and others for recovery of money. In the past you have been issued summon, but you have failed to receive the same. The above dispute is posted on **30-05-2025** for your appearance. On that day you have to appear in person at 10:30 A.M. before the Deputy Registrar referred above. Other-wise the case will be decided ex-parte.
Sd/- **DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR, KARIMNAGAR.**

BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR AT: KARIMNAGAR
ARB No. M/KA 844 of 2024
Between:-
M/s.Margadarsi Chit Fund Private Limited., Ramagundam. ...Disputant
AND
DEEKONDA SAMPATH KUMAR & Others ...Opponents
NOTICE
To,
O-1 DEEKONDA SAMPATH KUMAR,
S/o.Pochamallu,
R/o.H.No.1-1/6, Road No.2,
Laxminagar, By pass Road, Mancherial.
O-2 BONKURI RAGHU,
S/o. Anandam,
R/o. H.No.73-37, 3rd Zone 7th Ward,
Kalyanikhani, Mandamarri, Mancherial Dist.
O-3 GAJULA SWAMY,
S/o. Chinnaiah,
R/o. H.No.26-6-37,
Rada Gambala Basthi,
Bellampally, Mancherial Dist.
O-6 DHEEKONDA BINDUMATHI,
W/o. Sampath kumar,
R/o. H.No. 1-1/6, Road No.2,
Laxmi nagar, By Pass Road,
Mancherial.
Take notice that the above Dispute is filed against you and others for recovery of money. In the past you have been issued summon, but you have failed to receive the same. The above dispute is posted on **30-05-2025** for your appearance. On that day you have to appear in person at 10:30 A.M. before the Deputy Registrar referred above. Other-wise the case will be decided ex-parte.
Sd/- **DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR, KARIMNAGAR.**

నవోదయ పాఠశాల నిర్మాణానికి స్థల పరిశీలన

హాజీపూర్, ఏప్రిల్ 17 : మండలంలోని ర్యాలీగడ్‌పూర్‌లో నవోదయ పాఠశాల నిర్మాణానికి అనువైన స్థలాన్ని గురువారం కలెక్టర్ కుమార్ దీపక్ పరిశీలించారు. గ్రామ శివారులోని ప్రభుత్వ భూమి 19 ఎకరాలున్నట్లు హాజీపూర్ తహసీల్దార్ కలెక్టర్‌కు వివరించారు. కలెక్టర్ వెంట ఆర్ఐ ప్రభు, రెవెన్యూ కార్యాలయ సిబ్బంది ఉన్నారు.

ఓపెన్ పరీక్షలకు ఏర్పాట్లు

నస్పూర్, ఏప్రిల్ 17 : ఈ నెల 20 నుంచి 26 వరకు జిల్లాలో జరిగే ఓపెన్ పదవ, ఇంటర్మీడియట్ పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు డీఈవో యాదయ్య తెలిపారు. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, మధ్యాహ్నం 2.30 గంటల నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు పరీక్ష ఉంటుందన్నారు. జిల్లాలో పదవ తరగతి కోసం 3, ఇంటర్ కోసం 5 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

పాత నేరస్తులకు కౌన్సెలింగ్

శ్రీరాంపూర్, ఏప్రిల్ 17: గతంలో నేరాలు చేసిన, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతూ రాత్రి పూట పని పాట లేకుండా తిరుగుతున్న మైనర్, ఇతర వ్యక్తులకు వారి తల్లిదండ్రులను పిలిచి కౌన్సెలింగ్ చేసి బైండ్ ఓవర్ చేసినట్లు శ్రీరాంపూర్ సీఐ వేణుచందర్ పేర్కొన్నారు. గురువారం శ్రీరాంపూర్‌లో వాహనాలు తనిఖీలో ధ్రువ పత్రాలు లేని, వాహనాలకు నంబర్ ప్లేట్లు లేని వాహనాలను, మైనర్ పిల్లలు వాహనాలు నడిపే వారిని ఎస్ఐ సంతోష్ పట్టుకున్నారు. అనంతరం వారిని పోలీస్ స్టేషన్‌కు తీసుకెళ్లి కౌన్సెలింగ్ ఇచ్చారు. నంబర్ ప్లేట్లు లేని వాహనాలకు బిగించారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడినా, నిబంధనలు ఉల్లంఘించినా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. రౌడీ షీట్ ఉన్న వారిలో మార్పు పీడీ యాక్ట్ నమోదు చేస్తామని హెచ్చరించారు. మైనర్లు నేరాలు చేస్తే వారి తల్లి దండ్రులపై కూడా యాక్షన్ తీసుకుంటామని హెచ్చరించారు. అనంతరం వాహనాలు నడిపిన మైనర్ పిల్లల తండ్రులను తహసీల్దార్ వద్ద బైండోవర్ చేసినట్లు సీఐ పేర్కొన్నారు.

రోడ్డు నిబంధనలు పాటించాలి

భీమారం, ఏప్రిల్ 17 : మద్యం సేవించి వాహనాలు నడిపినా, రోడ్డు భద్రతా నిబంధనలు పాటించకపోయినా కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ కే. శ్వేత సూచించారు. మండల కేంద్రంలోని బస్టాండ్ ప్రాంతంలో రోడ్డు ప్రమాదాల నివారణలో భాగంగా ఆటో డ్రైవర్లకు, ఓనర్లకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ మాచర్ల, సిబ్బంది నిహాల్ షేక్ తదితరులు పాల్గొన్నారు.

సీపీఆర్‌పై నర్సింగ్ విద్యార్థులకు శిక్షణ

మంచిర్యాల అర్బన్, ఏప్రిల్ 17: కరీంనగర్ మెడికవర్ దవాఖాన ఆధ్వర్యంలో గురువారం మంచిర్యాల జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ నర్సింగ్ కళాశాలలో విద్యార్థులకు సీపీఆర్‌పై శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. సడెన్ హార్ట్ ఎటాక్‌కు గురైతే ప్రాణాలు ఎలా కాపాడాలో డాక్టర్ సౌమిత్, నర్సింగ్ సూపరింటెండెంట్ లావణ్య వివరించారు. ఈ శిక్షణలో మెడికవర్ దవాఖాన సెంటర్ హెడ్ గుర్రం కిరణ్, కళాశాల ప్రిన్సిపాల్ సుజాత, అసిస్టెంట్ ప్రొఫెసర్లు, విద్యార్థినులు, సిబ్బంది పాల్గొన్నారు.

రైతులకు ఇబ్బంది కలిగించవద్దు

దండేపల్లి, ఏప్రిల్17: వరిధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఇబ్బంది లేకుండా చూడాలని సివిల్ సప్లై డీసీఎస్వో బ్రహ్మారావు, డీఎం శ్రీకళ అన్నారు. దండేపల్లి మండలంలోని నంబాల గ్రామంలో ఏర్పాటు చేసిన కేంద్రాన్ని గురువారం పరిశీలించి సిబ్బంది, రైతులకు పలు సూచనలు చేశారు. ఆయన వెంట ఐకేపీ సిబ్బంది, రైతులు, నిర్వాహకులు ఉన్నారు.

నంబాలలో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

నంబాలలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మార్కెట్ కమిటీ చైర్మన్ దాసరి ప్రేంచందర్ గురువారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డీఆర్డీవో కిషన్, మార్కెటింగ్ ఫైనాన్స్ డీపీఎం రమేశ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు రాకేశ్, సునీత, ఐకేపీ ఏపీఎం బ్రహ్మయ్య, సీసీలు, వీవో సభ్యులు, రైతులు ఉన్నారు.

జైపూర్ మండలంలో..

జైపూర్, ఏప్రిల్ 17 : మండలంలోని శివ్వారం, పౌనూర్, వేలాల, కుందారం గ్రామాల్లో గురువారం వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమాల్లో చల్లా సత్యనారాయణరెడ్డి, విశ్వంభర్ రెడ్డి, లక్ష్మీనారాయణరెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ గుండు తిరుపతి, మంథెన లక్ష్మణ్, గోనే నర్సయ్య, పండుగ రాజన్న, శీలం వెంకటేశం, సంతోషం చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

మండల అభివృద్ధికి కృషి చేయాలి

మందమర్రి రూరల్, ఏప్రిల్17: మండల అభివృద్ధికి అధికారులు కృషి చేయాలని మండల ప్రత్యేక అధికారి అనిత అన్నారు.గురువారం మండలంలోని ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో సమావేశ మందిరంలో ఎంపీడీవో రాజేశ్వర్ ఆధ్వర్యంలో నిర్వహించిన అయా శాఖల అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. తాగునీటి, వైద్య సేవలు తదితర అంశాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో సత్యనారాయణ,అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

అడవి పంది దాడిలో బాధితుడికి నష్టపరిహారం

హాజీపూర్, ఏప్రిల్ 17 : అడవి పంది దాడిలో గాయపడిన వ్యక్తికి నష్ట పరిహారం అందజేసినట్లు పాత మంచిర్యాల సెక్షన్ ఆఫీసర్ హతవుల్లా తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం పాత మంచిర్యాలకు చెందిన సింగం శంకర్ గౌడ్‌పై జూలై 2024 సంవత్సరంలో దాడి చేసి గాయ పర్చిందన్నారు. దానికి సంబంధించిన రూ.24 వేల చెక్కును గురువారం పాత మంచిర్యాల బీట్ ఆఫీసర్ రాజేందర్, తిమ్మాపూర్ బీట్ ఆఫీసర్ సంతోష్‌తో కలిసి అందజేశారు.

ఆరుగురి బైండోవర్

హాజీపూర్, ఏప్రిల్ 17 : మండలంలోని వేంపల్లి గ్రామంలో గత నెలలో జరిగిన దొంగతనం కేసులో గురువారం ఆరుగురిని హాజీపూర్ తహసీల్దార్ శ్రీనివాస్ రావ్ దేశ్ పాండే ముందు బైండోవర్ చేసినట్లు హాజీపూర్ ఎస్ఐ స్వరూప్ రాజ్ తెలిపారు. వేంపల్లికి చెందిన నాగిరెడ్డి రమేశ్, జిల్లా కేంద్రంలోని రేకులవాడ గర్మిళ్లకు చెందిన సౌవుళ్ళ అవినాష్, జిల్లా కేంద్రంలోని ఎన్టీఆర్ నగర్‌కు చెందిన ముప్పిడిపల్లి చందు, చింతల కృష్ణ, పాత గర్మిళ్లకు చెందిన అట్ల సంతోష్, అందే అశోక్‌ను తహసీల్దార్ ఎదుట బైండోవర్ చేయగా సంవత్సర కాలపరిమితితో లక్ష రూపాయల జరిమానా లేదా ఆరు నెలల జైలు శిక్ష షరతుతో బెయిల్ మంజూరు చేశారన్నారు. ఈ కేసులో గతంలో అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించగా శిక్ష ముగించుకొని బెయిల్ పై వచ్చారని ఎస్ఐ తెలిపారు. తదుపరి ఎలాంటి నేరాలు చేయకుండా ఉండేందుకు తహసీల్దార్ ముందు హాజరు పర్చినట్లు తెలిపారు. ఇక నుంచి నేరాలకు పాల్పడితే కేసు నమోదు చేసి లక్ష రూపాయల నగదును జప్తు చేసి, జైలుకు పంపిస్తామని హెచ్చరించారు.

మే 17 వరకు గాలికుంటు నివారణ కార్యక్రమం

భీమారం, ఏప్రిల్ 17 : భీమారం మండలంలోని గ్రామాల్లో గాలి కుంటు టీకాలు ఇస్తున్నామని రైతులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా పశు వైద్యాధికారి ఈ. శంకర్ సూచించారు. మండల కేంద్రంలో బుధవారం గాలికుంటు పశువులకు గాలికుంటు టీకాలు వేశారు. ఈ కార్యక్రమంలో మండల పశువైద్యాధికారి రాకేశ్ శర్మ తదిరులు పాల్గొన్నారు.

నీటి సమస్య పరిష్కారానికి చర్యలు

బెల్లంపల్లి(తాండూర్) ఏప్రిల్ 17 : తాండూర్ మండలంలోని మాదారం టౌన్‌షిప్‌లో నెలకొన్న నీటి సమస్యను పరిష్కరించడానికి సింగరేణి అధికారులు చర్యలు చేపట్టారు. ఈ క్రమంలో గోలేటి ఏరియా సివిల్ డీజీఎం మదీనా భాషా, ఏఈ రాజేంద్రప్రసాద్, సూపర్‌వైజర్ శ్రీనివాస్, తహసీల్దార్ ఇమ్రాన్‌ఖాన్, ఎంపీడీవో శ్రీనివాస్ టౌన్‌షిప్‌లో పర్యటించారు. ట్యాంకర్ల ద్వారా చేస్తున్న నీటి సరఫరాను వారు పరిశీలించారు. మోటార్ల సాయంతో ఫిల్టర్‌బెడ్ వద్ద నీటిని నింపే ప్రక్రియను చూసి తిరిగి సమస్య రాకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సంబంధిత సిబ్బందికి అధికారులు సూచించారు. మాదారం టౌన్‌షిప్‌లో శాశ్వతంగా నీటి సమస్యను పరిష్కరించడానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు సంబంధిత శాఖల అధికారులు తెలిపారు.

భూభారతి చట్టంపై అవగాహన

వాంకిడిలో మాట్లాడుతున్న కలెక్టర్ వెంకటేశ్ ధోత్రే

లక్షెట్టిపేటలో మాట్లాడుతున్న కలెక్టర్ కుమార్ దీపక్

హాజీపూర్, ఏప్రిల్ 17 : ప్రభుత్వం నూతనంగా ఏర్పాటు చేసిన భూ భారతి చట్టం ద్వార భూ సమస్యలకు సత్వర పరిష్కారం లభిస్తుందని మంచిర్యాల కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని శ్రీనివాస గార్డెన్‌లో ఏర్పాటు చేసిన నూతన ఆర్వోఆర్ చట్టంపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతు భూ భారతి చట్టం ద్వారా భూ రికార్డుల్లో సరిదిద్దుతామన్నారు. క్రయ, విక్రయాలను నిర్వహించే ముందు సర్వే చేసిన మ్యాప్‌ను రిజిస్ట్రేషన్ పత్రాలను జతపర్చాల్సి ఉంటుందన్నారు. అంతక ముందు ఆర్డీవో నూతన చట్టంలోని అంశాలను చదివి వినిపించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సబావత్ మోతీలాల్, ఆర్డీవో శ్రీనివాస రావ్, డీఆర్డీఏ అధికారి కిషన్, తహసీల్దార్ శ్రీనివాస్ రావ్ దేశ్ పాండే, మండల వ్యవసాయ అధికారి కృష్ణ, మండల ఉపాధి హామీ ఏపీవో మల్లయ్య, మండలంలోని సర్పంచ్‌లు,అధికారులు, రైతులు పాల్గొన్నారు.

లక్షెట్టిపేట పట్టణంలో..

లక్షెట్టిపేట, ఏప్రిల్ 17: లక్షెట్టిపేటలోని వ్యవసాయ మార్కెట్ యార్డ్‌లోని రైతు వేదికలో భూ భారతి చట్టంపై అవగాహన సదస్సు నిర్వహించారు. కలెక్టర్ కుమార్ దీపక్ పాల్గొని మాట్లాడారు. రిజిస్ట్రేషన్, మ్యుటేషన్, తప్పులు సవరణ, భూ సర్వే తదితర సమస్యలు త్వరగా పరిష్కారమవుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ మోతీలాల్, ఆర్డీవో శ్రీనివాసులు, ఎమ్మార్వో దిలీప్ కుమార్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఆరిఫ్, నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, రైతులున్నారు.

భూభారతి ద్వారా భూ సమస్యల పరిష్కారం

వాంకిడి, ఏప్రిల్ 17: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూభారతి నూతన (ఆర్వోఆర్) చట్టం ద్వారా భూ సమస్యల సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని కుమ్రం భీం ఆసిఫాబాద్ కలెక్టర్ వెంకటేశ్ ధోత్రే అన్నారు. గురువారం వాంకిడిలోని రైతు వేదికలో భూభారతి చట్టంపై అవగాహన సదస్సు నిర్వహించారు. అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఎం. డేవిడ్, ఆసిఫాబాద్ రాజస్వ మండల అధికారి లోకేశ్వర్ రావులతో కలిసి హాజరై మాట్లాడారు. భూమి కొనుగోలు, దానం, తనఖా, పాలు పంపకాల ద్వారా భూమిపై హక్కులు సంక్రమిస్తే తహసీల్దార్ రిజిస్ట్రేషన్ చేసి హక్కుల రికార్డులలో మార్పు చేసి పట్టాదారు పాసు పుస్తకాన్ని జారీ చేస్తారని, ఈ ప్రక్రియ ఒకే రోజులో పూర్తయ్యే విధంగా చట్టంలో పొందుపరిచారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వాంకిడి తహసీల్దార్ రియాజ్ అలీ, ఎంపీడీవో ప్రవీణ్, రెవెన్యూ సిబ్బంది, నాయకులు, రైతులు తదితరులున్నారు.

గందరగోళం మధ్య మేకలమండి వేలంపాట రద్దు

మంచిర్యాలటౌన్, ఏప్రిల్ 17: మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో మేకలమండి వేలంపాట విషయంలో గందరగోళ పరిస్థితులు నెలకొన్నాయి. తర్జనభర్జనల మధ్య చివరికి గురువారం రాత్రి వేలంపాటలను రద్దు చేస్తున్నట్లు మున్సిపల్ ఆర్వో శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. ఫిబ్రవరిలోనే ఈ ప్రక్రియను పూర్తిచేయాల్సి ఉన్నప్పటికీ అప్పుడు రద్దుచేశారు. ఆర్థిక సంవత్సరం ప్రారంభమయ్యాక వేలంపాట నిర్వహణకు నోటీసులు పిలిచారు. గురువారం వేలంపాటను నిర్వహించాల్సి ఉండగా స్థానిక, స్థానికేతర సమస్యను తెరమీదకు తెచ్చారు. స్థానికులతో వేలంపాటను నిర్వహించారు. అందులో పాల్గొన్న కాంట్రాక్టర్లు గతంలో పాటకంటే తక్కువకే పాడడంతో ఈ పాటను రద్దు చేస్తున్నట్లు ప్రకటించారు. మంచిర్యాలకు చెందిన వారికే వేలంపాటలో పాల్గొనేందుకు అవకాశమిస్తామని అధికారులు చెబుతున్నారు. కానీ వేరే ప్రాంతానికి చెందిన వారు దీనిని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. నిబంధనల్లో ఎవరైనా పాల్గొనే వీలుందన్నారు. స్థానికులైతేనే వేలంలో పాడిన సొమ్ము చెల్లించకపోతే సదరు కాంట్రాక్టర్‌కు చెందిన ఇంటిని, ఇతర ఆస్తులను గానీ జప్తు చేసే అవకాశం ఉంటుందని అధికారులు చెబుతున్నారు.

డీపీవో పర్యటన

రికార్డులు పరిశీలిస్తున్న డీపీవో

జైపూర్, ఏప్రిల్ 17: మండలంలోని మిట్టపల్లి, కాన్కూర్, మదిగుంట, గంగిపెల్లి, శెట్‌పల్లి గ్రామాల్లో గురువారం డీపీవో వెంకటేశ్వర్ రావు ఆకస్మికంగా పర్యటించారు. రికార్డులు తనిఖీ చేసి పారిశుద్ధ్య కార్యక్రమాలను పరిశీలించారు. తడి చెత్త, పొడి చెత్త, ప్లాస్టిక్ కవర్ల నిషేధం, నర్సరీలు, సెగ్రిగేషన్ షెడ్‌లు, శ్వశాన వాటిక తదితర అంశాలపై పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో బాపురావు, కార్యదర్శులు సాయికిరణ్, బీ సురేందర్, పీ సురేందర్, సురేశ్, ఏ సత్యనారాయణ, ప్రతిభరాణి తదితరులు పాల్గొన్నారు.

బీట్ ఆఫీసర్‌పై దాడి చేసిన ఇద్దరి అరెస్ట్

జన్నారం, ఏప్రిల్ 17: డివిజన్‌లోని ఇందన్‌పెల్లి రేంజ్ పరిధిలోని బడతన్‌పేట బీట్ ఆఫీసర్ రుబీనా తలత్‌ను, ఆమె భర్త అప్రోజ్‌పై దాడిచేసిన ఇద్దరిని అరెస్టు చేసి లక్షెట్టిపేట కోర్టులో హాజరుపరిచినట్లు స్థానిక ఎస్ఐ రాజ వర్ధన్ తెలిపారు. దాడికి పాల్పడిన కవ్వాల్ గ్రామానికి చెందిన ఎండీ ఎజాజొద్దీన్, ఎండీ రియాజొద్దీన్లను అదుపులోకి తీసుకొని కోర్టులో హాజరుపరిచినట్లు తెలిపారు.

ఎల్ ఆర్ఎస్ ప్రక్రియ వేగవంతం చేయాలి

నస్పూర్, ఏప్రిల్ 17 : ఎల్ఆర్ఎస్ పథకంలో భాగంగా లే అవుట్ లేని భూముల క్రమబ్ధీకరణ కోసం అందిన దరఖాస్తులకు సంబంధించి అర్హులైన లబ్ధిదారుల నుంచి రుసుము వసూలు వేగవంతం చేయాలని రాష్ట్ర పురపాలక శాఖ ముఖ్య కార్యదర్శి దాన కిశోర్ అన్నారు. గురువారం హైదరాబాద్ నుంచి వీడియోకాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్, అదనపు కలెక్టర్,మున్సిపల్ కమిషనర్‌తో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఈ నెల 30లోగా రుసుము చెల్లించేలోగా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో డీపీవో వెంకటేశ్వర్‌రావు , అధికారులు పాల్గొన్నారు.

న్యాయవాదుల నిరసన

నిరసన వ్యక్తం చేస్తున్న న్యాయవాదులు

మంచిర్యాల అర్బన్, ఏప్రిల్ 17: సూర్యపేటలో న్యాయవాదిపై దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని మంచిర్యాల బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు భుజంగరావు డిమాండ్ చేశారు. గురువారం మంచిర్యాల పట్టణంలోని జిల్లా కోర్టు భవనం ముందు న్యాయవాదులు నిరసన తెలిపారు.

న్యాయవాదుల విధుల బహిష్కరణ

లక్షెట్టిపేట, ఏప్రిల్ 17: కోదాడ న్యాయవాది కిశోర్‌పై జరిగిన దాడికి నిరసనగా లక్షెట్టిపేట బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం కోర్టు విధులను బహిష్కరించారు. ఈ నిరసనలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కొమిరెడ్డి సత్తన్న, జనరల్ సెక్రటరీ ఎస్. ప్రదీప్ కుమార్, ఉపాధ్యక్షుడు నలినికాంత్, కోశాధికారి సుమన్ చక్రవర్తి , న్యాయవాదులు, సీనియర్ న్యాయవాదులు దితరులు పాల్గొన్నారు.

కన్నయ్య కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి

కన్నయ్య చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

వేమనపల్లి, ఏప్రిల్ 17 : మండలంలోని మంగెనపల్లి గ్రామానికి చెందిన నాయిని కన్నయ్య పెత్తందారుల వేధింపులతో మృతిచెందాడని అతని కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ అన్నారు. గురువారం మంగెనపల్లి గ్రామంలో కన్నయ్య కుటుంబాన్ని పరామర్శించారు. కన్నయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కన్నయ్య కుటుంబానికి చెందిన సీలింగ్ పట్టా భూమిని ఎనగంటి చిన్నన్న కొడుకు హరీశ్ అక్రమంగా పట్టా చేసుకుంటే తహసీల్దార్, ఎస్ఐకి ఫిర్యాదు చేసినా ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని పేర్కొన్నారు. ప్రభుత్వం కన్నయ్య కుటుంబానికి పట్టా భూమి, కుటుంబంలో ఒకరికి ఉద్యోగం , రూ. 50 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని డిమాండ్ చేశారు. కన్నయ్య మృతికి కారణమైన చిన్నన్న, అతని భార్య లక్ష్మి, అక్రమంగా పట్టా చేసుకున్న హరీశ్‌పై కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. లేదంటే ప్రభుత్వ కార్యాలయాలు, ప్రజాప్రతినిధుల ఇండ్లను ముట్టడిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం రాష్ట్ర కార్యదర్శి, ఉపాధ్యక్షుడు సచిన్, రవికుమార్, నాయకులు ఆశయ్య, శ్రీనివాస్, రాజన్న, ఎర్మ పున్నం, ఉమారాణి, సంకె రవి, మల్లేశ్వరి, అబ్దుల్లా, ప్రసాద్, చందు, శ్రీనివాస్, సమ్మక్క, రమేశ్, మోహన్, మహేశ్, జయరావు తదితరులున్నారు.

బీసీల డిమాండ్లు నెరవేర్చాలి

మంచిర్యాల ఏసీసీ, ఏప్రిల్ 17 : బీసీల న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలని బీసీ సంఘాల నాయకులు డిమాండ్‌చేశారు. బీసీల సమస్యలను పరిష్కరించాలని ఢిల్లీలో ఆమరణ దీక్ష చేస్తున్న హిందూ బీసీ మహాసభ అధ్యక్షుడు బత్తుల సిద్ధేశ్వర్‌కు మద్దతుగా గురువారం మంచిర్యాల బీసీ భవన్‌లో నిరసన వ్యక్తం చేశారు. కేంద్రం వెంటనే బీసీ కుల గణన చేపట్టాలని, బీసీల న్యాయమైన డిమాండ్లను పరష్కరించి సిద్ధేశ్వర్ దీక్షను విరమింపజేయాలని డిమాండ్ చేశారు. లేదంటే ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘాల నాయకులు మల్లయ్య, రాజేశం, అంజయ్య, కొండయ్య, రామదాసు, అశోక్, చరణ్, ప్రభాకర్, రవీందర్, రాజు తదితరులు పాల్గొన్నారు.

పాత బకాయిలు పూర్తి చేసి బ్యాంక్ గ్యారెంటీలు ఇవ్వాలి

నస్పూర్, ఏప్రిల్ 17 : జిల్లాలో 2024-25 యాసంగి వరిధాన్యం కొనుగోలు ప్రక్రియ ప్రారంభిస్తామని రైస్‌మిల్లర్లు పాత బకాయిలు పూర్తి చేసి బ్యాంక్ గ్యారెంటీలు ఇవ్వాలని అదనపు కలెక్టర్ మోతీలాల్ అన్నారు. గురువారం అదనపు కలెక్టర్ చాంబర్‌లో జిల్లా పౌరసరఫరాల అధికారి బ్రహ్మారావు, జిల్లా మేనేజర్ శ్రీకళతో కలిసి రైస్‌మిల్లర్లతో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ బాయిల్డ్ రైస్ మిల్లర్లకు గతంలో కేటాయించిన వరిధాన్యం లక్ష్యాలకు సంబంధించి పాత బకాయిలు లేకుండా పూర్తి చేయాలని, బ్యాంక్ గ్యారెంటీలను ఇవ్వాలని లేదంటే సీజన్‌లో ధాన్యం కేటాయించబోమని తెలిపారు.

వృద్ధురాలిని అనాథాశ్రమంలో చేర్పించిన బ్లూకోల్ట్స్‌పోలీసులు

మంచిర్యాల అర్బన్, ఏప్రిల్ 17: మంచిర్యాలలో జిల్లా కేంద్రంలోని మతి స్థిమితం సరిగా లేని వృద్ధురాలిని పోలీసులు గుర్తించి కల్వారీ యువశక్తి అనాథాశ్రమంలో బ్లూ